క్లుప్తంగా

ఘనంగా చండీ హోమం



ప్రొద్దుటూరు కల్చరల్ : చండీ హోమాన్ని నిర్వహిస్తున్న అర్చకులు

ప్రొద్దుటూరు కల్చరల్ : స్థానిక అగస్త్యేశ్వరాలయంలో మంగళవారం పౌర్ణమి పర్వదిన సందర్భంగా లోక కళ్యాణార్థం చండీ హోమాన్ని నిర్వహించారు. వేకువజామున అగస్త్యేశ్వర స్వామి, రాజరాజేశ్వరి అమ్మవారికి విశేష అభిషేకాలు, అర్చనలు చేసి ప్రత్యేకంగా పూలతో అలంకరించారు. అనంతరం లోకకళ్యాణార్థం గణపతి, నవగ్రహ, రుద్ర, చండీహోమాన్ని వేదపండితుల ఆధ్వర్యంలో శాస్త్రోక్తంగా నిర్వహించి పూర్ణాహుతి సమర్పించారు. కాగా బుధవారం ఆరుద్ర నక్షత్రం సందర్భంగా ఉదయం 7 గంటలకు మృత్యుంజయ హోమాన్ని నిర్వహిస్తున్నట్లు ఆలయ కమిటీ చైర్మన్ కొత్తమిద్దె రఘురామిరెడ్డి, దేవాదాయశాఖ ఏసీ శంకర్ బాలాజీ తెలిపారు.

వైభవంగా దత్తజయంతి



ప్రత్యేక అలంకరణలో దత్తాత్రేయస్వామి

ప్రొద్దుటూరు కల్చరల్ : స్థానిక శివాలయం వీధిలోని శ్రీ విశ్వంభర దత్తాత్రేయస్వామి ఆలయంలో మంగళవారం దత్తాత్రేయస్వామి జయంతి సందర్భంగా ప్రత్యేక పూజలు చేశారు. వేకువజామున దత్తాత్రేయస్వామికి మూలవిరాట్‌కు, దత్తాత్రేయస్వామి అనఘాదేవిల ఉత్సవ మూర్తులకు విశేష అభిషేకాలు, అర్చనలు చేసి ప్రత్యేకంగా నూతన వస్త్రాలతో, పూలతో అలంకరించారు. మధ్యాహ్నం భక్తులకు అన్న ప్రసాద వినియోగం జరిగింది. అలాగే నందిని క్లాత్‌మార్కెట్ సమీపంలో శ్రీ పాద వల్లభ సేవా సంఘం ఆధ్వర్యంలో దత్తాత్రేయ స్వామి జయంతిని నిర్వహించారు. 400 మందిపైగా భక్తులకు అన్నప్రసాదం చేశారు. కార్యక్రమంలో సేవా సంఘం సభ్యులు చింతకుంట జయచంద్ర, కిరణ్, రామచంద్రరావు, చిన్ని తదితరులు పాల్గొన్నారు.

కొనసాగిన వికసిత్ భారత్ సంకల్ప్ యాత్ర

చాపాడు : మండలంలోని చియ్యపాడు, సోమాపురం గ్రామాలలో మంగళవారం వికసిత్ భారత్ సంకల్ప బస్సు యాత్ర నిర్వహించారు. ఈ సందర్భంగా బీజేపీ నియోజకవర్గ ఇన్‌చార్జి సుబ్బరాయుడు కేంద్ర ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలను ఉద్దేశించి ప్రజలకు వివరించారు. బీజేపీ మండల అధ్యక్షులు చంద్రశేఖర్‌రెడ్డి, ఈఓపీఆర్డీ రాధాకృష్ణవేణి, ఆయా గ్రామ సచివాలయాల సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

ఘనంగా సీపీఐ ఆవిర్భావ దినోత్సవం

ప్రొద్దుటూరు : మండలంలోని పెన్నానగర్‌లో ఉన్న సీపీఐ కార్యాలయంలో మంగళవారం ఏరియా కార్యదర్శి పి.సుబ్బరాయుడు అధ్యక్షతన సీపీఐ ఆవిర్భావ దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. సీపీఐ జెండాను జిల్లా కార్యవర్గ సభ్యుడు బి.రామయ్య ఎగురవేశారు. ఈ కార్యక్రమంలో సీపీఐ ఏరియా నాయకుడు శివారెడ్డి, చేనేత సంఘం నాయకుడు రామకృష్ణ, ఇన్సాఫ్ జిల్లా కార్యదర్శి షరీఫ్, సీపీఐ జిల్లా సమితి నాయకుడు హరి, ఏఐటీయూసీ, భవన నిర్మాణ కార్మిక సంఘం నాయకులలు పాల్గొన్నారు.

నిరసన

ప్రొద్దుటూరు : ఎమ్మార్పీఎస్ నాయకుడు శివ అమృతానగర్‌లో పేదలను బెదిరిస్తున్నాడని ఏపీ ఎమ్మార్పీఎస్ రాష్ట్ర కార్యదర్శి సుధాకర్ మాదిగ తెలిపారు. మంగళవారం మధ్యాహ్నం స్థానిక తహసీల్దార్ కార్యాలయం వద్ద నిరసన తెలిపిన అనంతరం తహసీల్దార్ నజీర్ అహ్మద్‌కు వారు వినతి పత్రం సమర్పించారు. ఈ సందర్భంగా సుధాకర్ మాదిగ మాట్లాడుతూ ప్రభుత్వ నిబంధనల మేరకు తహసీల్దార్ పేదలైన మానకింది దస్తగిరమ్మకు 1507, హసీనాకు 1508 నంబర్లలో ఇంటి స్థలాలు మంజూరు చేశారన్నారు. అయితే గతంలో ఎమ్మార్పీఎస్ నాయకుడిగా ఉంటూ ప్రస్తుతం మాజీగా ఉన్న శివ వీరిని బెదిరించి దాడికి ప్రయత్నించాడన్నారు. ఈ విషయాన్ని పరిశీలించి అధికారులు చర్యలు తీసుకోవాలని కోరారు.

మున్సిపల్ కార్మికుల సమస్యలను పరిష్కరించాలి

ప్రొద్దుటూరు : మున్సిపల్ కార్యాలయం వద్ద మంగళవారం ఏపీ మున్సిపల్ వర్కర్స్, ఎంప్లాయిస్ యూనియన్ (సీఐటీయూ) ఆధ్వర్యంలో నిరవధిక సమ్మెలో భాగంగా కార్మికులు నిరసన వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా యూనియన్ పట్టణ గౌరవాధ్యక్షుడు సత్యనారాయణ, ప్రధాన కార్యదర్శి సాల్మన్ మాట్లాడుతూ మున్సిపాలిటీలో 240 మంది మున్సిపల్ కార్మికులు విధులు నిర్వహిస్తున్నారని, వారంతా విధులు బహిష్కరించి సమ్మెలో పాల్గొన్నారన్నారు. మున్సిపల్ కాంట్రాక్టు, ఔట్‌సోర్సింగ్ కార్మికులను పర్మినెంట్ చేయాలని, కనీస వేతనం రూ.26 వేలు ఇవ్వాలన్నారు. కార్యక్రమంలో యూనియన్ పట్టణాధ్యక్షుడు చంటి, కోశాధికారి రాఘవేంద్ర, ప్రమీలమ్మ, గురమ్మ పాల్గొన్నారు.

ఆణిముత్యాలను వెలికితీసేందుకే ఆడుదాం ఆంధ్ర



ప్రొద్దుటూరు : క్రికెట్ ఆడి ఆడుదాం ఆంధ్ర పోటీలను ప్రారంభిస్తున్న ఎమ్మెల్యే రాచమల్లు శివప్రసాదరెడ్డి



క్రీడలలో భాగంగా క్రికెట్ ఆడుతున్న ఎమ్మెల్యే ఎస్.రఘురామిరెడ్డి



బద్వేలు అర్బన్ : వాలీబాల్ టోర్నమెంట్‌ను ప్రారంభిస్తున్న ఎమ్మెల్యే డాక్టర్ సుధ

ప్రొద్దుటూరు : క్రీడా ఆణిముత్యాలను వెలికితీసేందుకే ప్రభుత్వం ఆడుదాం ఆంధ్ర కార్యక్రమాన్ని నిర్వహిస్తోందని ఎమ్మెల్యే రాచమల్లు శివప్రసాదరెడ్డి పేర్కొన్నారు. ప్రొద్దుటూరు నియోజకవర్గానికి సంబంధించి స్థానిక అనిబిసెంట్ క్రీడా మైదానంలో ఏర్పాటు చేసిన ఆడుదాం ఆంధ్ర క్రీడా పోటీలను మంగళవారం ఎమ్మెల్యే రాచమల్లు ప్రారంభించారు. ఎమ్మెల్యే మాట్లాడుతూ ఇలాంటి గొప్ప కార్యక్రమాన్ని నిర్వహించినందుకు సీఎం జగన్‌కు క్రీడాకారుల తరపున కృతజ్ఞతలు తెలిపారు. అనంతరం ఎమ్మెల్యే క్రికెట్ ఆడి పోటీలను ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్‌పర్సన్ భీమునిపల్లి లక్ష్మీదేవి, నియోజకవర్గ స్పెషల్ ఆఫీసర్ రామ్మోహన్, డీఆర్‌డీఏ పీడీ ఆనంద్‌నాయక్, పద్మశాలి కార్పొరేషన్ చైర్‌పర్సన్ జింకా విజయలక్ష్మి, జేసీఎస్ జిల్లా కోఆర్డినేటర్ కల్లూరు నాగేంద్రారెడ్డి, పట్టణ కన్వీనర్లు కాకర్ల నాగేశ్వరెడ్డి, పోసా భాస్కర్, వైఎస్సార్‌సీపీ రాష్ట్ర అదనపు కార్యదర్శి పోరెడ్డి నరసింహారెడ్డి, అటవీ అభివృద్ధి సంస్థ డైరెక్టర్ సానపురెడ్డి ప్రతాప్‌రెడ్డి, వైఎస్సార్‌సీపీ పట్టణాధ్యక్షులు కామిశెట్టి బాబు, కోనేటి సునంద, ఏసీపీ మునిరత్నం, మున్సిపల్ ఇంజనీర్ సాయికృష్ణ, నాగార్జున, దస్తగిరి, గురుమూర్తి, కృష్ణారెడ్డి,ఓబుల్‌రెడ్డి, పాలరామిరెడ్డి, సిద్దారెడ్డి పాల్గొన్నారు.

చదువుతోపాటు క్రీడలు ముఖ్యమే

రాజుపాళెం : యువత చదువుతోపాటు క్రీడలు ముఖ్యమేనని మండల ఇన్‌చార్జి ఎంపీపీ వెలవలి నారాయణరెడ్డి పేర్కొన్నారు. మండలంలోని అర్కటవేముల గ్రామంలో మంగళవారం మండల స్థాయి క్రీడా పోటీలను నారాయణరెడ్డితోపాటు ఎంపీటీసీ సభ్యులు శివనాగిరెడ్డి, ఎంపీడీఓ వెంకటరెడ్డి ప్రారంభించారు. ఎంపీడీఓ మాట్లాడుతూ క్రికెట్‌తోపాటు బ్యాడ్మింటన్, ఖోఖో, కబడ్డీ, వాలీబాల్ పోటీలను ఆయా గ్రామాల సచివాలయాల పరిధిలో నిర్వహిస్తామన్నారు. కార్యక్రమంలో సర్పంచ్ ప్రభావతి, వైఎస్సార్‌సీపీ నాయకులు గౌతం రెడ్డి, వెంకటరెడ్డి, మధుసూదన్‌రెడ్డి, ఈఓపీఆర్డీ షాకీర్ ఆలీఖాన్ పాల్గొన్నారు.

విద్యార్థుల నైపుణ్యత వెలికితీతకే క్రీడలు

బ్రహ్మంగారిమఠం: ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి విద్యార్థులకు ఆటల పట్ల ఉన్న నైపుణ్యతను వెలికి తీసేందుకు ఆడుదాం ఆంధ్రా క్రీడలను ఏర్పాటు చేయడం జరిగిందని ఎమ్మెల్యే శెట్టిపల్లె రఘురామిరెడ్డి తెలిపారు. మంగళవారం బ్రహ్మంగారిమఠంలో ఆడుదాం ఆంధ్రా పోటీలను ప్రారంభించిన అనంతరం మాట్లాడారు. ఆడుదాం ఆంధ్రా ప్రారంభంలో ఎమ్మెల్యే క్రికెట్‌లో బ్యాటింగ్ ఆడారు. ఈకార్యక్రమంలో ఎమ్మెల్సీ రమేష్‌యాదవ్, మైదుకూరు నియోజకవర్గం సమన్వయకర్త ఎస్.నాగిరెడ్డి, జెడ్పీటీసీ ఎం.రామగోవిందరెడ్డి, ఎంపీపీ సి.వీరనారాయణరెడ్డి, పార్టీ మండల కన్వీనర్ మేకల రత్నకుమార్‌యాదవ్, ఎంపిటీసీ మనోహరాచారి, నాయకులు భాస్కర్‌రెడ్డి, శివారెడ్డి, సుబ్బరాజు, జోగయ్య.

ఆటలతో అందరికీ ఆరోగ్యం

మైదుకూరు : ఆటలతో ప్రతి ఒక్కరూ ఆరోగ్యంతో ఉంటారని మైదుకూరు నియోజకవర్గ ప్రత్యేక అధికారి, స్పెషల్ డిప్యూటీ కలెక్టర్ చంద్రమోహన్ అన్నారు. నంద్యాలంపేట జెడ్పీ హైస్కూల్‌లో మంగళవారం ఆయన ఆడుదాం ఆంధ్ర క్రీడా పోటీలను ప్రారంభించారు. తొలుత స్పెషల్ డిప్యూటీ కలెక్టర్ చంద్రమోహన్, మండల ప్రత్యేక అధికారి కృష్ణమూర్తి, మండల వైస్ ఎంపీపీ ఊటుకూరు రఘురామిరెడ్డి తదితరులు సరదాగా క్రికెట్ ఆడారు. కార్యక్రమంలో ఎంపీపీ కడప థామస్, నంద్యాలంపేట సర్పంచ్ చెన్నూరు ఓబయ్య, వైఎస్సార్‌సీపీ నాయకులు సుబ్బిరెడ్డి, రామశివారెడ్డి పాల్గొన్నారు.

పోటీలను ప్రారంభించిన మున్సిపల్ చైర్మన్

మైదుకూరు మున్సిపాలిటీ స్థాయిలో మంగళవారం నిర్వహించిన ఆడుదాం ఆంధ్ర క్రీడా పోటీలను మున్సిపల్ చైర్మన్ మాచనూరు చంద్ర ప్రారంభించారు. స్థానిక మేధా డిఫెన్స్ అకాడమి మైదానంలో పాల్గొంటున్న క్రీడాకారులకు ప్రభుత్వం అందించిన క్రీడా సామాగ్రిని మున్సిపల్ చైర్మన్ పంపిణీ చేశారు. అంతకుముందు స్పెషల్ డిప్యూటీ కలెక్టర్ చంద్రమోహన్ క్రీడా పోటీల ఏర్పాట్లను పరిశీలించారు. మున్సిపల్ చైర్మన్, కమినర్ రంగస్వామి, డిప్యూటీ తహసీల్దార్ మల్లికార్జున క్రీడాకారులను పరిచయం చేసుకుని, సరదాగా కొద్దిసేపు క్రికెట్ ఆడారు. మున్సిపల్ అధికారి సుబ్బరాయుడు పాల్గొన్నారు.

క్రీడలను ప్రోత్సహించేందుకే ..

చాపాడు : గ్రామీణ ప్రాంతాలలో సైతం క్రీడలను ప్రోత్సహించేందుకు ప్రభుత్వం ఆడుదాం ఆంధ్రా కార్యక్రమం చేపట్టిందని మండల అధ్యక్షులు తెలిదేల లక్షుమయ్య అన్నారు. మండలంలోని అన్నవరం గ్రామ సచివాలయ పరిధిలో మంగళవారం ఆడుదాం ఆంధ్రా క్రీడలను నిర్వహించారు. హైదరాబాదుకు చెందిన గీతం ఇన్‌ఫ్రా ప్రైవేటు లిమిటెడ్ సంస్థ నిర్వాహకులు పల్లవలి రవీంద్రారెడ్డి రూ.50వేల ఖర్చుతో ఆట స్థలం తయారు చేయించారు. అనంతరం క్రీడలను ప్రారంభించారు. మండల ప్రత్యేకాధికారి సురేష్‌రెడ్డి, వైఎస్సార్‌సీపీ జేసీఎస్ కన్వీనర్ రామోహన్‌రెడ్డి, ఎంపీడీఓ శ్రీధర్‌నాయుడు, ఈఓపీఆర్డీ రాధాకృష్ణవేణి, పంచాయతీ కార్యదర్శి శ్రీనివాసులు, ఎంపీటీసీ సీమోన్, సర్పంచ్‌లు పీరయ్య, మునేంద్ర తదితరులు పాల్గొన్నారు.

ఆడుదాం ఆంధ్ర పోటీలు ప్రారంభం

దువ్వూరు : మండలంలోని అన్ని సచివాలయాల పరిధిలో ఆడుదాం ఆంధ్ర పోటీలు ఘనంగా ప్రారంభమయ్యాయి. మండలంలోని చింతకుంట గ్రామంలో ఆడుదాం ఆంధ్ర పోటీలను ఎంపీపీ కానాల జయచంద్రారెడ్డి, మండల ప్రత్యేక అధికారి ఓబులేసు నందన్ ప్రారంభించారు. కార్యక్రమంలో తహసీల్దార్ రమకుమారి, ఎంపీడీఓ జగదీశ్వరరెడ్డి, ఎస్ఐ శ్రీనివాసులు, వైసీపీ నాయకులు కోగటం వీరారెడ్డి, ఎంపీటీసీ ఖాదర్‌బాషా పాల్గొన్నారు.



పోరుమామిళ్ల : క్రికెట్ పోటీలను ప్రారంభిస్తున్న ఎమ్మెల్సీ గోవిందరెడ్డి



బి.మఠం: క్రీడలను ప్రారంభిస్తున్న ఎమ్మెల్యే రఘురామిరెడ్డి, ఎమ్మెల్సీ రమేష్‌యాదవ్

క్రీడాకారుల్లో ప్రతిభను వెలికితీయడమే లక్ష్యం

బద్వేలు అర్బన్ : గ్రామీణ, పట్టణ ప్రాంతాల్లోని క్రీడాకారుల్లో దాగి ఉన్న ప్రతిభను వెలికితీసి వారిని జిల్లా స్థాయి,రాష్ట్ర స్థాయి క్రీడాకారులుగా తీర్చిదిద్దడమే ప్రభుత్వ లక్ష్యమని ఎమ్మెల్యే డాక్టర్ సుధ, వైఎస్సార్‌సీపీ యువజన విభాగం రాష్ట్ర నాయకులు దేవసాని ఆదిత్యరెడ్డి పేర్కొన్నారు. ఆడుదాం ఆంధ్రా కార్యక్రమంలో భాగంగా మంగళవారం మండల పరిధిలోని చింతలచెరువు పంచాయితీలో గల బయనపల్లె గ్రామంలో నిర్వహించిన క్రీడా పోటీలను వారు ప్రారంభించారు. అనంతరం తొలి సర్వీస్ చేసి వాలీబాల్ పోటీలను ప్రారంభించారు. కార్యక్రమంలో వైఎస్సార్‌సీపీ జిల్లా ప్రధాన కార్యదర్శులు బి.రామసుబ్బారెడ్డి, పెద్దపోలిరెడ్డి, జెడ్పీటీసీ చిన్నపోలిరెడ్డి, యువజన విభాగం జిల్లా అధ్యక్షుడు ఎన్.శ్రీకాంత్‌రెడ్డి, వైఎస్సార్‌సీపీ మండల కన్వీనర్ మల్లేశ్వర్‌రెడ్డి, సింగిల్‌విండో అధ్యక్షుడు ప్రభాకర్‌రెడ్డి, సర్పంచ్‌లు జయరామిరెడ్డి, వేణు, కుప్పాలరమణ, రవి, గంగిరెడ్డి, ఎంపీడీఓ నూర్జహాన్ పాల్గొన్నారు.

పోరుమామిళ్ల : ఆడుదాం ఆంధ్రాకు పేరుతో క్రీడాకారులను ప్రోత్సహించేందుకు ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి గొప్పనిర్ణయం తీసుకున్నారని ఎమ్మెల్సీ డీసీ గోవిందరెడ్డి పేర్కొన్నారు. మంగళవారం పోరుమామిళ్ల జూనియర్ కళాశాల మైదానంలో ఏర్పాటు చేసిన 'ఆడుదాం ఆంధ్రాకు' కార్యక్రమంలో ఎమ్మెల్సీ మాట్లాడారు. పంచాయతీరాజ్ రూరల్ డెవలప్‌మెంట్ రాష్ట్ర సలహాదారు నాగార్జున రెడ్డి, ఆప్కాస్ స్టేట్ డైరెక్టర్ డాక్టర్ కళ్యాణ చక్రవర్తి మాట్లాడారు. జెడ్పీటీసీ ముత్యాల ప్రసాద్, వైస్ ఎంపీపీ రాజశేఖర్, సర్పంచ్ చిత్తా రవిప్రకాష్ రెడ్డి, ఎంపీటీసీ కల్వకూరి రమణ, కోఆప్షన్ మెంబర్ అల్లా, ఎంపీడీఓ వరప్రసాదరావు పాల్గొన్నారు.

ఆడుదాం ఆంధ్ర క్రీడలు గ్రామీణులకు వరం

అట్లూరు : ఆడుదాం-ఆంధ్ర క్రీడలు గ్రామీణులకు వరం అని ఎమ్మెల్యే డాక్టరు సుధా పేర్కొన్నారు. మండల పరిధిలోని అట్లూరులో ఏర్పాటు చేసిన ఆడుదాం-ఆంధ్ర క్రీడా పోటీల ఆమె ప్రారంభించారు. ముందుగా క్రికెట్ పోటీలను ప్రారంభించారు. కార్యక్రమంలో మండల అధ్యక్షురాలు పొత్తపి రమాదేవి, మండల కన్వీనరు ముడమాల ప్రభాకర్ రెడ్డి, వైఎస్సార్‌సీపీ జిల్లా సంయుక్త కార్యదర్శి అందూరు రామకృష్ణారెడ్డి, మణ్యం మల్లికార్జునరెడ్డి, అట్లూరు, కుంభగిరి సర్పంచులు యల్లమ్మ, గంగమ్మ, మండల నాయకులు పాల్గొన్నారు.

క్రీడలతో మానసిక ఉల్లాసం

బద్వేలు అర్బన్ : క్రీడలతో సంపూర్ణ ఆరోగ్యంతోపాటు మానసిక ఉల్లాసం లభిస్తుందని ఆర్డీఓ ఆకుల వెంకటరమణ పేర్కొన్నారు. ఆడుదాం ఆంధ్రా క్రీడ సంబరాలు ప్రారంభోత్సవం సందర్భంగా మంగళవారం స్థానిక మున్సిపల్ కార్యాలయం ఆవరణలో నిర్వహించిన కార్యక్రమంలో ఆయన మాట్లాడారు. డ అనంతరం వైఎస్సార్‌సీపీ యువజన విభాగం రాష్ట్ర నాయకులు దేవసాని ఆదిత్యరెడ్డి, మున్సిపల్ చైర్మన్ రాజగోపాల్‌రెడ్డి, కుడా చైర్మన్ గురుమోహన్, తదితరులు బ్యాటింగ్ చేసి క్రీడాపోటీలను ప్రారంభించారు. కార్యక్రమంలో నగర కార్పొరేషన్ చైర్‌పర్సన్ రమణమ్మ, గిద్దలూరు అసెంబ్లీ ఎన్నికల పరిశీలకులు బంగారుశేనయ్య, వైఎస్సార్‌సీపీ మున్సిపాలిటీ అధ్యక్షుడు సుందర్‌రామిరెడ్డి, జిల్లా కార్యదర్శి యద్దారెడ్డి, మున్సిపల్ వైస్‌చైర్మన్‌లు గోపాలస్వామి, సాయిక్రిష్ణ పాల్గొన్నారు.

ఘనంగా ఆడుదాం ఆంధ్రా క్రీడా పోటీలు

కాశినాయన : ముఖ్యమంత్రి వైఎస్‌జగన్‌మోహన్‌రెడ్డి ప్రవేశపెట్టిన 'ఆడుదాం ఆంధ్రా' కార్యక్రమంలో భాగంగా మంగళవారం మండలంలోని నరసాపురం , కోడిగుడ్లపాడు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలలో వైఎస్సార్‌సీపీ మండల అధ్యక్షుడు ఎన్.విశ్వనాథరెడ్డి, జేసీఎస్ కన్వీనర్ జి.హనుమంతరెడ్డిలు క్రీడా పోటీలను ప్రారంభించారు. కార్యక్రమంలో సర్పంచ్‌లు వెంకటరామిరెడ్డి, వలి, శారదాదేవి, ఎంపీడీఓ మైథిలి, ఈఓపీఆర్‌డీ ముజఫర్‌రహీమ్, స్థానిక వైఎస్సార్‌సీపీ నాయకులు, క్రీడాకారులు పాల్గొన్నారు.

క్రీడలతో మానసిక ఉల్లాసం

కలసపాడు : క్రీడలతో శారీరక దృఢత్వంతో పాటు మానసిక ఉల్లాసం పొందవచ్చని వైఎస్సార్‌సీపీ మండల అధ్యక్షుడు సగిలిసుదర్శన్ అన్నారు. మంగళవారం స్థానిక సగిలేరు వద్ద ఉన్న క్రీడా మైదానంలో ఆడుదాం ఆంధ్రా కార్యక్రమంలో భాగంగా క్రీడా పోటీలను ఆయన ప్రారంభించారు. కార్యక్రమంలో వైఎస్సార్‌సీపీ నాయకులు సూదారామకృష్ణారెడ్డి, పురుషోత్తంరెడ్డి, చిత్తారాజశేఖర్‌రెడ్డి, నారాయణయాదవ్, ఎ.వి.భాస్కర్‌రెడ్డి, షరీఫ్, రాంబాబు, స్పెషలాఫీసర్ మురళీధర్‌రెడ్డి, ఎంపీడీఓ మహబూబ్ బీ, క్రీడాకారులు పాల్గొన్నారు.

ఆడుదాం ఆంధ్రాకు విశేష స్పందన

గోపవరం : ఆడుదాం ఆంధ్రాకు విశేష స్పందన లభించింది. మంగళవారం మండల వ్యాప్తంగా అన్ని సచివాలయాల పరిధిలో ఆడుదాం ఆంధ్రాకు సంబంధించి క్రికెట్ టోర్నమెంట్‌ను చిన్నగోపవరంలో వైఎస్సార్‌సీపీ మండల అధ్యక్షుడు మల్లికార్జునరెడ్డి ప్రారంభించారు. మండల ప్రత్యేకాధికారి ఎం.నాగరాజ, ఎంపీడీఓ సాయినాయక్, ఈఓపీఆర్డీ హసీనా అన్ని సచివాలయాల పరిధిలో ప్రారంభమైన ఆడుదాం ఆంధ్రాను పర్యవేక్షించారు. కార్యక్రమంలో సర్పంచ్‌లు వెంకటలక్షుమ్మ, లక్ష్మీదేవి, ఎంపీటీసీ సరస్వతి, డీడీఓలు విజయకుమార్, శ్రీనివాసులరెడ్డి, వెంకటసుబ్బయ్య, మోశ, సచివాలయ సిబ్బంది, వలంటీర్లు పాల్గొన్నారు.

నైపుణ్యాన్ని వెలికి తీసేందుకే క్రీడా పోటీలు

బి.కోడూరు : గ్రామీణ ప్రాంతాల్లోని యువతీ యువకుల్లో నైపుణ్యాన్ని వెలికి తీసేందుకే ఆటల పోటీలు అని జెడ్పీటీసీ దావీదు తెలిపారు. మంగళవారం మండల కేంద్రమైన బి.కోడూరులో ఆడుదాం ఆంధ్రా క్రీడాపోటీలను జెడ్పీటీసీ దావీదు, ఎంపీడీఓ భాస్కర్‌రావు, సర్పంచ్ మునిరెడ్డి, అధికారులు కలిపి జెండా ఊపి ఆటలపోటీలను ప్రారంభించారు.



క్రీడా సామాగ్రిని అందిస్తున్న మున్సిపల్ చైర్మన్ మాచనూరు చంద్ర



రాజుపాళెం : క్రీడాకారులను పరిచయం చేసుకుంటున్న ఇన్‌చార్జి ఎంపీపీ నారాయణరెడ్డి



క్రికెట్ ఆడుతున్న స్పెషల్ డిప్యూటీ కలెక్టర్ చంద్రమోహన్



అట్లూరు : ఆడుదాం ఆంధ్ర ఆటలను ప్రారంభిస్తున్న ఎమ్మెల్యే సుధా



బద్వేలు అర్బన్ : మాట్లాడుతున్న ఆర్డీఓ వెంకట రమణ



చాపాడు : అన్నవరంలో ఆడుదాం ఆంధ్రా క్రీడలను ప్రారంభిస్తున్న ఎంపీపీ, అధికారులు

పేదలకు వరం ఆరోగ్యశ్రీ



ఆరోగ్యశ్రీ కార్డు అందిస్తున్న ఎమ్మెల్యే రాచమల్లు

ప్రొద్దుటూరు : డాక్టర్ వైఎస్ఆర్ ఆరోగ్యశ్రీ కార్డులు పేద ప్రజలకు ఓ వరమని ఎమ్మెల్యే రాచమల్లు శివప్రసాదరెడ్డి పేర్కొన్నారు. ప్రొద్దుటూరు నియోజకవర్గానికి కొత్తగా మంజూరైన ఆరోగ్యశ్రీ కార్డులను మంగళవారం సాయంత్రం సోములవారిపల్లె గ్రామ పంచాయతీ ఈశ్వర్‌రెడ్డినగర్‌లో పంపిణీ చేశారు. ఎంపీపీ సానబోయిన శేఖర్ యాదవ్ అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యే మాట్లాడుతూ ఆరోగ్యశ్రీ కార్డు విలువ మొత్తాన్ని ప్రభుత్వం రూ.5 లక్షల నుంచి రూ.25లక్షలకు పెంచడం గొప్ప విషయమన్నారు. గతంలో 1059 జబ్బులు మాత్రమే ఆరోగ్యశ్రీ పథకంలో ఉండగా, ప్రస్తుతం వాటిని 3,250కి పెంచారన్నారు. వైఎస్ఆర్ ముఖ్యమంత్రి అయ్యాక ఆరోగ్య శ్రీ పథకాన్ని ప్రవేశపెట్టి పేద ప్రజలకు ఆరోగ్య భరోసా ఇచ్చారన్నారు. ఆయన తనయుడైన సీఎం జగన్ ప్రస్తుతం రూ.25 లక్షలకు వైద్య ఖర్చుల వ్యయాన్ని పెంచారన్నారు. ప్రొద్దుటూరు నియోజకవర్గానికి సంబంధించి ఆరోగ్యశ్రీ పథకం ద్వారా ఇప్పటి వరకు 26,698 మందికి వైద్య చికిత్సలు అందించి రూ.58.93 కోట్లు ఖర్చు చేశామన్నారు. ఆరోగ్యశ్రీ పథకం పేద ప్రజలకు సంజీవని లాంటిదని పేర్కొన్నారు. సోములవారిపల్లె పంచాయతీ పరిధిలోని ప్రజలు తొలి నుంచి తనను ఆదరిస్తున్నారని చెప్పారు. మూడు మార్లు తాను సూచించిన అభ్యర్థులనే సర్పంచ్‌లుగా గెలిపించారన్నారు. ఎంపీపీ శేఖర్ యాదవ్ మాట్లాడుతూ గతంలో పాతికేళ్లపాటు పనిచేసిన ఎమ్మెల్యేలు ఉన్నా సోములవారిపల్లె పంచాయతీకి ఒరిగిందేమి లేదన్నారు. ఎమ్మెల్యే రాచమల్లు హయాంలో సిమెంటు రోడ్లు నిర్మించామని, తాగునీటి పథకం ఎంపీ నిధుల ద్వారా నిర్మించుకున్నామన్నారు. కసువు సేకరణకు సంబంధించిన ట్రాక్టర్‌ను ఎమ్మెల్యే తన సొంత డబ్బు రూ.9 లక్షలు వెచ్చించి కొనుగోలు చేసి ఇచ్చారన్నారు. సమావేశంలో సర్పంచ్ మోపూరి ప్రశాంతి, ఉప సర్పంచ్ మార్తల కృష్ణారెడ్డి, డాక్టర్ హనీఫ్ బాబా, మాజీ సర్పంచ్ రమణయ్య, పద్మశాలి కార్పొరేషన్ చైర్‌పర్సన్ జింకా విజయలక్ష్మి, జెడ్పీ కోఆప్షన్ మాజీ సభ్యుడు అక్బర్, ఎంపీటీసీలు గౌస్, బాలగుర్రమ్మ, మాబాషా, వైఎస్సార్‌సీపీ మండల కన్వీనర్ మార్తల ఓబుళరెడ్డి పాల్గొన్నారు.

సామాజిక న్యాయం జగన్‌తోనే సాధ్యం



మాట్లాడుతున్న డాక్టర్ 'కళ్యాణ చక్రవర్తి

పోరుమామిళ్ల : సామాజిక న్యాయం ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డితో సాధ్యమని ఆప్కాస్ స్టేట్ డైరెక్టర్ డాక్టర్ కళ్యాణ్ చక్రవర్తి పేర్కొన్నారు. మంగళవారం పోరుమామిళ్లలో ఆయన స్వగృహంలో మళ్లీ జగనే సీఎంగా ఎందుకు కావాలి కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన విలేకరులతో మాట్లాడుతూ వైఎస్ జగన్ ముఖ్యమంత్రి అయ్యాక బలిజలకు అత్యంత ప్రాధాన్యత ఇచ్చారన్నారు. జిల్లాలో రామచంద్రయ్యకు ఎమ్మెల్సీ పదవి, పోరుమామిళ్లలో నాకు, బద్వేలులో గురుమోహన్‌కు పదవులు ఇచ్చారన్నారు. ఇంతలా బలిజలకు మేలు చేస్తున్న జగనే మా నమ్మకం అన్నారు. సమావేశంలో వైస్ ఎంపీపీ రాజశేఖర్, గానుగపెంట సర్పంచ్ వీరభద్రుడు, మాజీ సర్పంచ్ భూతప్ప, మాజీ ఉప సర్పంచ్ రాల్లపల్లె నరసింహులు, బలిజ నాయకులు మద్దిలేటి, వెంకటసుబ్బయ్య, మనోహర్ తదితరులు పాల్గొన్నారు.

లలితాదేవికి ప్రత్యేక పూజలు

ప్రొద్దుటూరు కల్చరల్ : స్థానిక పాతమార్కెట్‌లోని శ్రీలలితాదేవి, రతనాల వేంకటేశ్వరస్వామి ఆలయంలో మంగళవారం పౌర్ణమి పర్వదిన సందర్భంగా ప్రత్యేక పూజలు నిర్వహించారు. సాయంత్రం మహిళలు సామూహికంగా కుంకుమార్చనలు చేసి కర్పూర హారతులు ఇచ్చారు.

వైభవంగా సత్యనారాయణ వ్రతం

కలసపాడు : స్థానిక లక్ష్మీచెన్నకేశవస్వామి ఆలయంలో మంగళవారం టీటీడీ, హిందూ ధర్మ ప్రచార పరిషత్‌శాఖ ఆధ్వర్యంలో మార్గశిర శుక్లపౌర్ణమి సందర్భంగా పురోహితులు వారణాసివెంకటరమణయ్య అర్చకత్వంలో సత్యనారాయణవ్రతం అత్యంత భక్తిశ్రద్ధలతో నిర్వహించారు. కార్యక్రమంలో హిందూ ధర్మ ప్రచార పరిషత్ కడప జిల్లాశాఖ నిర్వాహకులు పి.గోపిబాబు, జిల్లా ధర్మ ప్రచార మండలి సభ్యులు తుపాకులశ్రీనివాసులు, ఆలయ నిర్వాహకులు తదితరులు పాల్గొన్నారు.

నేడు మడూరులో సచివాలయ భవన సముదాయం ప్రారంభం

చాపాడు : మండలంలోని మడూరులో నూతనంగా నిర్మించిన గ్రామ సచివాలయం, రైతు భరోసా కేంద్రం, విలేజ్ క్లీనిక్ భవనాలను బుధవారం ప్రారంభించనున్నట్లు మండల అధ్యక్షులు తెలిదేల లక్షుమయ్య తెలిపారు. ఉదయం 9.30 గంటలకు ప్రారంభోత్సవం చేయనున్న ఈ కార్యక్రమానికి కలెక్టర్ విజయరామరాజు, ఎమ్మెల్యే శెట్టిపల్లె రఘురామిరెడ్డి హాజరవుతారని పేర్కొన్నారు. ఈ సందర్భంగా అధికారులు, ప్రజాప్రతినిధులు హాజరుకావాలని ఎంపీపీ కోరారు.

నేడు మండల సర్వసభ్య సమావేశం

దువ్వూరు : మండల సరస్వసభ సమావేశాన్ని మంగళవారం ఉదయం 10.30 గంటలకు ఎంపీడీఓ సభా భవనంలో జరుగుతుందని ఎంపీపీ కానాల జయచంద్రారెడ్డి, ఎంపీడీఓ జగదీశ్వరరెడ్డి ఒక ప్రకటనలో తెలిపారు. ఈ సమావేశానికి ఎమ్మెల్యే శెట్టిపల్లె రఘురామిరెడ్డి హాజరవుతారని, జెడ్పీటీసీ, ఎంపీటీసీలు, సర్పంచ్‌లు హాజరు కావాలని కోరారు. అధికారులు వారి శాఖలకు సంబంధించిన నివేదికలతో సమావేశానికి రావాలని తెలిపారు.

మేమంతా వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీనే



వైఎస్సార్‌సీపీ కండువాలతో కోనేటిపల్లి ఎస్సీ కాలనీ వాసులు

అట్లూరు : మేమంతా వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీలోనే కొనసాగుతున్నట్లు కుంభగిరి పంచాయతీ పరిధిలోని కోనేటిపల్లి ఎస్సీకాలనీ వాసులు పేర్కొన్నారు. సోమవారం బిజివేముల వీరారెడ్డి వర్ధంతి సందర్భంగా కొంత మంది భోజనాలకు ఆహ్వానిస్తే అక్కడికి వెళ్లాం. అక్కడ కొంత మంది మాపై టీడీపీ కండువాలు కప్పి వారికి అనుకూలమైన పత్రికల్లో మేము వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ నుంచి తెలుగుదేశం పార్టీలో చేరినట్లు రాయించుకున్నారు. ఉదయం పేపర్లో చూసిన వెంటనే మా వైఎస్సార్‌సీపీ నాయకులు అటవీశాఖ కార్పొరేషన్ డైరెక్టర్ రొండామల్లికార్జునరెడ్డిని పిలిపించుకుని మేమంతా మీ వెంటే ఉంటాం అని ఆ కాలనీకి చెందిన వార్డు మెంబర్ గంపా జయరాం, గంపారామసుబ్బయ్య, గంపాసుబ్బయ్య, మద్దెలనాగరాజు, సుబ్బరాయుడు, గంపా శివ, రమణతో పాటు కాలనీలోని 30 కుటుంబాల వారు పేర్కొన్నారు. వారంతా వైఎస్సార్‌సీపీ కండువాలు కప్పుకుని మేము పార్టీ మారలేదని తెలిపారు. కార్యక్రమంలో స్థానిక ఎంపీటీసీ మద్దెలగంగయ్య (చిన్న), వైఎస్సార్‌సీపీ మండల నాయకులు పాలకొలను వేణుగోపాల్‌రెడ్డి, రొండాసుబ్బారెడ్డి, వంతెరపల్లి రామ్మూర్తిరెడ్డి, పెద్దిరెడ్డి సుబ్బరాయుడు, పెద్దేటి ఎరికలయ్య తదితరులు పాల్గొన్నారు.

ప్రభుత్వ ఖాళీ స్థలాలను పరిరక్షించేందుకు కృషి



మాట్లాడుతున్న మున్సిపల్ చైర్మన్ రాజగోపాల్‌రెడ్డి

బద్వేలు అర్బన్ : మున్సిపాలిటీ పరిధిలోని వివిధ సర్వేనెంబర్లలో ఉన్న సుమారు 40 ఎకరాల ప్రభుత్వ ఖాళీ స్థలాలను ఆంధ్రప్రదేశ్ మున్సిపాలిటీ చట్టం - 1965, సెక్షన్-37 ప్రకారం పరిరక్షించేందుకు మున్సిపల్ అధికారులు కృషి చేయాలని, ఇందుకు గెజిట్ నోటిఫికేషన్ విడుదల చేయాలని మున్సిపల్ చైర్మన్ వాకమళ్లరాజగోపాల్‌రెడ్డి పేర్కొన్నారు. మంగళవారం స్థానిక ఎన్‌జీవోకాలనీలోని మున్సిపల్ కార్యాలయ సభాభవనంలో నిర్వహించిన కౌన్సిల్ సమావేశంలో ఆయన మాట్లాడుతూ మున్సిపాలిటీ పరిధిలోని వివిధ ప్రాంతాల్లో ఉన్న ప్రభుత్వ ఖాళీ స్థలాలు కబ్జాకు గురికాకుండా కాపాడాల్సిన బాధ్యత మున్సిపల్ అధికారులపై ఉందని అన్నారు. సీజనల్ వ్యాధులు ప్రబలే అవకాశం ఉన్న నేపథ్యంలో పారిశుద్ధ్య సమస్య తలెత్తకుండా చూడాలని కోరారు. అనంతరం ఆయా వార్డుల్లో నెలకొన్న సమస్యలను పరిష్కరించాలని కౌన్సిలర్లు సమావేశం దృష్టికి తీసుకువచ్చారు. అనంతరం అజెండాలోని వివిధ అంశాలపై చర్చించి ఏకగ్రీవంగా తీర్మానం చేశారు. అలాగే 2024-25 ఆర్థిక సంవత్సరానికి గాను రూ.90.80 కోట్లతో రూపొందించిన అంచనా బడ్జెట్‌పై చర్చించి ఆమోదం తెలిపారు. అలాగే 2023-24 సవరించిన బడ్జెట్ వివరాలను సమావేశంలో తెలియజేశారు. కౌన్సిల్ సమావేశానికి హాజరైన ఎమ్మెల్యే డాక్టర్ సుధ మాట్లాడుతూ గడప గడపకు మన ప్రభుత్వం కార్యక్రమం ద్వారా గుర్తించిన సమస్యలను సకాలంలో పరిష్కరించాలని, అలాగే కార్యక్రమం ద్వారా మంజూరైన నిధులతో ఆయా సచివాలయాల పరిధిలో త్వరితగతిన పనులు పూర్తి చేయాలని అధికారులను ఆదేశించారు. కడప అర్బన్ డెవలప్‌మెంట్ అథారిటీకి సంబంధించిన రూ.2 కోట్ల నిధులతో బద్వేలు మున్సిపాలిటీలో పార్కు, వాకింగ్ ట్రాక్‌తో పాటు సుందరీకరణ పనులు చేపట్టనున్నట్లు కడప అర్బన్ డెవలప్‌మెంట్ అథారిటీ చైర్మన్ గురుమోహన్ తెలిపారు. మున్సిపల్ కమిషనర్ కె.వి.కృష్ణారెడ్డి, డీఈ సుమన్‌రెడ్డి, ఆయా వార్డుల కౌన్సిలర్లు, కో ఆప్షన్ మెంబర్లు, వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు.